పదునైన ప్రశ్నల్ని సంధిద్దాం !  శాస్త్రీయ ప్రగతినే సాధిద్దాం !!



నాస్తికమేళా రూపశిల్పి : చార్వాక రామకృష్ణ

**సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మా బొరుసు వంటివి !**
**అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !**

కదలండి !  కదలించండి !!  కదలిరండి !!!

2026 ఫిబ్రవరి 14,15 తేదీలలో గుంటూరు జిల్లా, మంగళగిరి సమీపములోని చార్వాకాశ్రమంలో జరిగే

# 34వ జాతీయ నాస్తికమేళాకు

మీ మీ కుటుంబాలతో తరలిరండి !

మిత్రులారా !

దేవుడి ఉనికిలో, దైవ భావంలో విశ్వాసం వుంచేది “ఆస్తికత్వం”. అయితే అందుకు విరుద్ధంగా వాటిని ఖచ్చితంగా తిరస్కరించేది ‘నాస్తికత్వం’. దైవభావాన్ని తిరస్కరించడం నాస్తికత్వంలో కీలకాంశమనే విషయంలో సందేహం లేదు. అయితే నాస్తికత్వం దేవుడులేడు అనే దగ్గరే ఆగిపోతే “విశ్వాసం” – “అవిశ్వాసాల” మధ్య సంఘర్షణగానే మిగిలిపోతోంది తప్ప సామాజిక ప్రయోజనం వుండదు. “ఆస్తిక” భావజాలం ప్రజా వ్యతిరేకమైంది, మనిషిని నిర్వీర్యుణ్ణిగా, నిస్సహాయకుడిగా, బలహీనుడిగా మారుస్తుంది. క్రియారహితుడిగా చేస్తుంది. మార్పుతో నమ్మకం లేకుండా యధాతథస్థితికి భావదాసుణ్ణి చేస్తుంది.

మనిషి తన వర్తమానానికి గానీ, భవిష్యత్తుకి గానీ తానే బాధ్యుడు. ప్రజలే చరిత్ర నిర్మాతలు. మహామహులుగాదు. దేవుడు అంతకన్నా కాదు. మార్పు సహజం. ప్రకృతికీ, మానవ సమాజానికీ రెంటికీ ఈ సూత్రం వర్తిస్తుంది. అదే గతితార్కిక భౌతికవాద సూత్రం. పదార్థం నిరంతర చలనంలో వుంది. మానవ సమాజం కూడా పదార్థం యొక్క ఒకానొక రూపమే. కనుక మానవ సమాజం కూడా నిరంతరం మార్పులకి లోనవుతూ వస్తోంది. మార్క్సిస్టు గతితార్కిక చారిత్రక భౌతికవాదం ప్రాతిపదికగా గల క్రియాశీలక నాస్తికవాదం; దోపిడీ రహితమైన, మనిషి మనిషిగా జీవించే మానవీయ సమాజ నిర్మాణం నాస్తిక సమాజం లక్ష్యం. మన దేశంలో వేల సంవత్సరాల క్రితమే పీడిత ప్రజల సిద్ధాంతంగా ముందుకొచ్చిన లోకాయతం, చార్వాకంలను వారసత్వంగా స్వీకరించి, శ్రమజీవుల సంస్కృతిగా “నాస్తికమేళా”ను చార్వాక రామకృష్ణగారు తీర్చిదిద్దారు.

సమాజంలోని తీరుబాటు దొరికిన వర్గాలు మొదట దేవుడినీ, తరువాత మత వ్యవస్థలనూ ప్రజలపై రుద్ది సమాజంలోని అంతరాలకు కూడా దేవుడే కారణమని మత వ్యవస్థల ద్వారా బోధించాయి. సామాజిక దోపిడీని, అసమానత్వాలను శాశ్వతం చేయటానికి సాంస్కృతిక అణచివేతను అనుసరించాయి. దేవుళ్ళీ, దెయ్యాల్నీ, పూజల్ని, కర్మకాండల్నీ, పునర్జన్మల్నీ, పూర్వజన్మ పాప పుణ్యాలనూ, జ్యోతిష్యాన్నీ, వాస్తునూ, శకునాల్నీ, తిధి వార నక్షత్రాల్నీ... ఒకటేమిటీ కొత్త, కొత్త మౌఢ్యాలైన అయ్యప్ప, భవానీ దీక్షలు, సువార్త, స్వస్థత కూటములు, దర్గాలు, తాయెత్తులతో భారీ వ్యాపారాన్ని చేస్తున్నారు.

పురాణ గాథలపై ఆధారపడిన నమ్మకాలకు, పౌరాణిక వ్యక్తులకు, దేవుళ్ళకు అనుగుణంగా చరిత్ర వక్రీకరిస్తూ, వాటిని చారిత్రక వాస్తవాలుగా ప్రచారం చేస్తున్నారు. తరతమ భేదాలతో మతాలన్నీ మూఢత్వాన్ని అజ్ఞానాన్ని పెంచి పోషించేవే. తర్కబద్ధతను, లౌకికవాదాన్ని మాత్రమే కాక, చట్టాన్ని కూడా అంగీకరించని సంస్థల మద్దతుతో దేశవ్యాప్తంగా మతతత్త్వ ఎజెండాను అమలు చేయటానికి ప్రణాళికాబద్ధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. సామ్రాజ్యవాదులకు, వారి దళారీలైన పరాధీన పాలకులకూ ‘మతం’ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే రాజకీయ సాధనం.

ఇవాళ దేశంలో ఫాసిస్టు శక్తులు స్వైర విహారం చేస్తున్నాయి. అఖండ భారత్ మహాకలల్లో విహరించే మతోన్మాద సంఘాలిప్పుడు సాంస్కృతిక పెత్తనం కోసం ప్రశ్నించే గొంతుల్ని, అసమ్మతిని తెలిపే బుద్ధి జీవుల్ని, అనాగరికపు ఆచారాల్ని ఎదిరించే హేతువాదుల్ని, పుక్కిటి పురాణాలు ప్రజల చరిత్ర కాదన్న చరిత్రకారుల్ని వేధించి ప్రాణాలు తీస్తున్నారు. వాస్తవం కంటే విశ్వాసం గొప్పదని మనోభావాల పేరుతో నిరూపితమైన సత్యాలను మంటగలిపే ఉన్మాదపు చేష్టలకు తెగపడుతున్నారు.

భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై దాడి, హర్యానా రాష్ట్ర అడిషనల్ డైరెక్టరు జనరల్ ఆఫ్ పోలీస్ వై. పూరన్ కుమార్ ఆత్మహత్య ఘటనలు ప్రస్తుతం మన దేశంలో నెలకొన్న వ్యవస్థీకృతమైన కులోన్మాదం, దానికి వెన్నుదన్నుగా నిలిచిన మతోన్మాద దుస్థితిని తెలుపుతున్నాయి. మతోన్మాద, కులోన్మాద భావజాలాన్ని పథకం ప్రకారమే వ్యాపింప చేస్తున్న రాజ్యం మహిళల పట్ల మరింత దారుణమైన అరాచకాలు ప్రబలేందుకు కారణం అవుతున్నది. కులాల కంపులో, మత మారణ హోమాల్లో మాదకద్రవ్యాల మత్తులోకి యువతరాన్ని దింపి సహజ వనరులను, మానవ వనరులను విదేశీ, స్వదేశీ కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారు.

చరిత్రలో ఇదేమీ కొత్తకాదు. క్రీస్తుపూర్వం 5, 6 శతాబ్దాలలోనే భౌతికవాదులైన చార్వాకులనూ, లోకాయతులను, ఆ తర్వాత బౌద్ధ, జైనాలను మతోన్మాదులు అతి క్రూరంగా అణచివేశారు. వారి గ్రంథాలను, సాహిత్యాన్ని తర్వాత తరాలకు అందకుండా ధ్వంసం చేసేశారు. ఇప్పుడు అదే మళ్ళీ మొదలయ్యింది. ప్రత్యామ్నాయ, ప్రగతిశీల సంస్కృతికి ప్రాతిపదికలన్నింటినీ ఈ ప్రతీఘాత శక్తులు తుడిచిపెట్టేస్తున్నాయి. ప్రగతిశీల శక్తులు దీని నుంచి సరైన గుణపాఠాలు తీసుకోవాలి. లేకుంటే పదే పదే ప్రతిఘాత శక్తులు సాంస్కృతిక జీవితంలోకి చొరబడి జనసామాన్యాన్ని ప్రభావితం చేస్తూ ఉంటాయి. పైగా ఇప్పుడు సాగుతున్న ప్రతీఘాత సాంస్కృతిక ఉద్యమం బలమైన ఫాసిస్టు రాజకీయాల అండతో సాగుతున్నది. అందువల్ల దీన్ని ఎదుర్కోవడం ఎంత కష్టమో అంత అనివార్యం కూడా.

ప్రస్తుతం భౌతికవాదులమనుకునే వారు కూడా ప్రజలకు ఆర్థిక, రాజకీయపరమైన కార్యక్రమాలు మాత్రమే చూపించి సాంస్కృతిక రంగంలో భావవాదాన్ని ఎదుర్కొనే చైతన్యాన్ని అందించనందువలన రకరకాల మత సంస్కృతిలో భాగస్వాములు కావటానికి పరుగులు పెడుతున్నారు. భావవాద భావజాలంలో కొట్టుకుపోతున్నారు. భౌతికవాదం ప్రజలకు తాత్వికాయుధం. మనం కోరుకునే నూతన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిగా హేతువాద ప్రత్యామ్నాయాన్ని సాంస్కృతిక, తాత్విక రంగంలో చూపెట్టే ప్రయత్న పూర్వక ఉద్యమ నిర్మాణ కృషి నిరంతరం సాగాలి. ప్రజలు కూడా తరతరాలుగా జీర్ణించుకుపోయిన భావవాద భావజాలాన్ని పట్టుకొని వేలాడకుండా చేయాలి.

అందువల్ల మనం ప్రత్యామ్నాయ సంస్కృతిని భావజాలాన్ని రూపొందించుకొని ప్రత్యామ్నాయ వ్యవస్థను నిర్మించుకోవాలి. ఆ మార్గంలో పయనించాలి. కనుక భౌతికవాద భావ విప్లవాన్ని మరింత శక్తివంతంగా మనం కొనసాగించాలి. భౌతికవాదులైన మనం ప్రత్యామ్నాయ సంస్కృతి నిర్మాణానికి ఈ నాస్తికమేళాను జరుపుకుందాం. అందరూ కలిసిరండి.

(త్రిప్పిచూడుము)

## 14-02-2026 - శనివారం ఉ॥ 9 గం.లకు ప్రారంభం

స్వాగతం : **చార్వాక,** S.S.F.

అధ్యక్షులు : **సి.హెచ్. శివారెడ్డి,** నాస్తికసమాజం

అంశం : **సమకాలీన సందర్భాలలో భగత్‌సింగ్ మరియు పెరియార్ నాస్తిక ఆలోచనల ప్రాసంగికత**

వక్త : **బి. రంగస్వామి,** న్యాయవాది, కర్ణాటక
(తెలుగు అనువాదం వుంటుంది)

అంశం : **ప్రాచీన భారతంలో 'చార్వాకం'**

వక్త : **యం.వి.యస్. శర్మ,** పూర్వ సంపాదకులు : ప్రజాశక్తి దినపత్రిక

### భోజన విరామం

స్వాగతం : **ఎన్. చంద్రశేఖర్,** భౌతికవాది

అధ్యక్షులు : **డా॥ సి.హెచ్. రమేష్‌బాబు,** విశ్రాంత ఆచార్యులు

అంశం : **పురాణ ప్రలాపం**

వక్త : **జె. లక్ష్మీరెడ్డి,** విశ్రాంత ఆచార్యులు

అంశం : **దాచేస్తే దాగని సత్యం 'జీవ పరిణామం'**

వక్త : **కట్టా సత్యప్రసాద్,** జనవిజ్ఞాన వేదిక

చర్చ : **శాస్త్రీయ దృక్పథ ప్రచారంలో అవలంబించాల్సిన విధానాలు**

సమన్వయ కర్తలు : **డా॥ సి.హెచ్. రవికుమార్, డా॥ శరత్,** జనవిజ్ఞాన వేదిక

### తేనీటి విరామం

స్వాగతం : **జె. నూకరాజు,** భౌతికవాది

అధ్యక్షులు : **మిస్కా కృష్ణయ్య** కుల నిర్మూలన పోరాట సమితి

అంశం : **మతాలు - మూఢ విశ్వాసాలు**

వక్త : **ముత్తై వేందన్,** ద్రవిడియన్ కల్చరల్ సెంటర్, తమిళనాడు
(తెలుగు అనువాదం వుంటుంది)

అంశం : **ఖగోళ విజ్ఞానం**

వక్త : **రవిరాజా పోతినేని,** వ్యవస్థాపకులు : A.S.T.R.O.
పరిశీలనాత్మక ఖగోళశాస్త్ర పరిశోధకులు

కార్యదర్శి నివేదిక : **ఎ. భాస్కర్,** నాస్తిక సమాజం

ది. 14-02-2026 శనివారం సాయంత్రం 6 గం.లకు **"నిప్పులపై నడక",**
**టెలిస్కోప్ ద్వారా అంతరిక్ష వీక్షణం**
**సాంస్కృతిక కార్యక్రమాలు**
పర్యవేక్షణ : **పల్లవోలు రమణ** జెవివి, **జీడి సారయ్య,** భారత నాస్తిక సమాజం (1995),
**లతీఫ్, పద్మావతి** నాస్తిక సమాజం

**నాస్తిక, హేతువాద, ప్రగతిశీల సాహిత్యం లభించును.**

పుస్తకావిష్కరణ :
మనిషితనం తప్ప ఏమీ తెలియని ఒట్టి చేతల మనిషి "చార్వాక రామకృష్ణ"
**ఆవిష్కర్తలు : డా॥ భానుప్రసాద్,** గౌరవ సంపాదకులు : చార్వాక మాసపత్రిక
**డా॥ టి. రాజారావు,** పౌరహక్కుల సంఘం నాయకులు

## 15-02-2026 - ఆదివారం ఉ॥ 9 గం.లకు ప్రారంభం

స్వాగతం : **డా॥ సమతా రోషిణి,** అనాటమీ ప్రొఫెసర్
అమ్మ నేత్ర, అవయవ, శరీరదాన ప్రోత్సాహకుల సంఘం

అధ్యక్షులు : **కె. బెన్‌హర్‌బాబు,** నాస్తిక సమాజం

అంశం : **ప్రైవేటీకరణ విధానాలు - మన దృక్పథం**

వక్త : **జి. ఈశ్వరయ్య,** రాష్ట్ర కార్యదర్శి, భారత కమ్యూనిస్టు పార్టీ, ఆం.ప్ర.

అంశం : **భారత రాజ్యాంగం - లౌకికవాదం - సవాళ్ళు**

వక్త : **డా॥ చెన్నుపాటి దివాకర్‌బాబు,**
ప్రిన్సిపాల్, శ్రీమతి వెలగపూడి దుర్గాంబ సిద్దార్థ న్యాయ కళాశాల, విజయవాడ

అంశం : **సంక్షోభ కాలంలో బుద్ధి జీవుల పాత్ర**

వక్త : **ఎన్. వేణుగోపాల్,** సంపాదకులు : వీక్షణం మాసపత్రిక

### భోజన విరామం

స్వాగతం : **డా॥ కె. లక్ష్మీనారాయణ,** భౌతికవాది

అధ్యక్షులు : **మైత్రి యాదయ్య,** నాస్తిక సమాజం

అంశం : **ఫాసిజం - భారతీయ సమాజం**

వక్త : **డా॥ బి.వి. రాఘవులు,** అధ్యక్షులు : మార్క్స్-అంబేడ్కర్ అధ్యయన వేదిక

అంశం : **వైజ్ఞానికతకు, మత భావాలకు పొసగని మైత్రి**

వక్త : **డా॥ జయకుమార్,** విద్యావేత్త, రచయిత

చర్చ : **జనగణన - కుల గణనలో 'నాస్తికుల గణన' ఆవశ్యకత**

సమన్వయ కర్తలు : **జె.వి. కృష్ణయ్య,** ఫిరా ఉపాధ్యక్షులు
**అభి గౌడ, చైతన్య గంగిరెడ్డి** నాస్తికులు

ముగింపు : **జె. సత్యనారాయణ,** నాస్తికసమాజం

నాస్తిక, హేతువాద, అభ్యుదయ పద్యాలాపన...
**గోపు చంద్రరావు, కన్నెబోయిన అంజయ్య**

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, ప్రజానాట్యమండలి,
నాస్తిక కళామండలి, ప్రజాకళా మండలి,
ప్రజా కళాకారులు, అరుణోదయ మరియు వివిధ ప్రజా సంఘాల
కళాకారుల సాంస్కృతిక కార్యక్రమములు కలవు.

# నాస్తిక సమాజం

**ఆంధ్రప్రదేశ్-తెలంగాణ**

వివరాలకు: **బి. సుధాకర్,** చార్వాకాశ్రమం,
నిడమర్రు పోస్ట్, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా. సెల్ : 9290619550.
https://charvaka.co.in

భోజన, వసతి సౌకర్యం కలదు

విజయవాడ - గుంటూరు మార్గంలో మంగళగిరి కలదు.
మంగళగిరి పాత బస్టాండ్ నుండి
నిడమర్రు, చార్వాకాశ్రమానికి ఆటోలు, బస్సులు సౌకర్యం కలదు.

## నాస్తిక సమాజం సవాల్ !

**దేవుడు, మహిమలు శాస్త్రీయంగా నిరూపించండి ! పది లక్షల రూపాయలు బహుమతి పొందండి !!**

**బహిరంగ వేదికపై ఉమ్మడి చర్చకు సంప్రదించండి :**

## నాస్తిక సమాజం

జాతీయ కార్యాలయం : చార్వాకాశ్రమం, నిడమర్రు పోస్ట్, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా. సెల్ : 9290619550.

**E-Mail : voiceofcharwaka@gmail.com Website : www.charvaka.co.in**